# ప్రమాదాల నివారణకు చర్యలు



**విశాలాంధ్ర-డెంకాడ :** డెంకాడ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామ పంచాయతీలో ప్రమాదాల నివారణ రోడ్డు భద్రత ప్రమాదార అరికట్టడంపై శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులు డెంకాడ ఎస్ఐ సన్యాసినాయుడు బ్లాక్ స్పాట్ ఏరియాస్ అయినా చింతలవలస జంక్షన్ అయినాడు జంక్షన్ ప్రాంతాలను సందర్శించి రోడ్డు భద్రతకు మెరుగుదలపై భద్రత అవసరాల గురించి చర్చించినారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి- డెంకాడ

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ ఎ.సన్యాసినాయుడు తెలిపారు. మండలంలో విజయ నగరం నుంచి నాతవలస, నాతవలసి నుంచి భోగాపురం జాతీయ రహదారి, విజయనగరం నుంచి విశాఖపట్నం వెళ్ళు జాతీయ రహదారి గ్రామాలను కలుపుతూ ఉన్న రోడ్లలో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈనేపథ్యంలో జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజనీరింగ్ కళాశాల 17 స్టాపర్ బోర్డులను ఏర్పాటు చేసిందన్నారు. వీటిని భోగాపురం రూరల్ సీఐ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో చింతలవలస 5వ బెటాలియన్ మెయిన్ రోడ్‌లో ఇండియా జంక్షన్ జొన్నాడ పైడితల్లి అమ్మవారి గుడి వద్ద, లెండి కాలేజ్ వద్ద ఉన్న రోడ్లలో ఈ స్టాపర్స్ బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ఆర్అండ్‌బి జెఇతో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్‌లను గుర్తించామన్నారు.




స్టాపర్లను ఏర్పాటు చేస్తున్న ఎస్ఐ, సిఐలు

శనివారం 05-04-2025



విజయనగరం జిల్లా



# రోడ్ సేఫ్టీ లో భాగంగా స్టాపర్లు ఏర్పాటు



డెంకాడ డి.డి. న్యూస్... ఈమధ్య రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న కారణంగా డెంకాడ పోలీస్ స్టేషన్ వారు రోడ్ సేఫ్టీ లో భాగంగా లెండి ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ వారి సహకారంతో, శుక్రవారం భోగాపురం రూరల్ సిఐ మరియు డెంకాడ ఎస్సై కలిసి ప్రమాదకర ప్రాంతాలలో 17 స్టాపర్లు ఏర్పాటు చేయడం జరిగినది అందులో మొదటిగా ఫిఫ్త్ బెటాలియన్ ప్రధాన ద్వారం వద్ద, అయినాడ జంక్షన్ వద్ద, జొన్నాడ పైడితల్లమ్మ దేవాలయం వద్ద, లెండి కాలేజ్ ఎదురు రోడ్డు వద్ద స్టాపర్లు ఏర్పాటు చేశామని డెంకాడ ఎస్సై సన్యాసినాయుడు తెలియజేశారు.